Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 154 | హైదరాబాద్ | సోమవారం 27 ఏప్రిల్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# ట్రంప్ డిన్నర్‌లో కాల్పులు

## ఐదు నుంచి 8 రౌండ్ల కాల్పుల శబ్దాలు

### సురక్షిత ప్రాంతానికి ట్రంప్, మంత్రుల తరలింపు అదుపులోకి నిందితుడు

### ఆ హోటల్‌లోనే ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్



అమెరికా వైట్‌హౌస్ సమీపంలోని వాషింగ్టన్ హిల్టన్ హోటల్‌లో నిర్వహించిన వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌లో ఓ దుండగుడు కాల్పులు జరిపాడు. కాల్పు ల ఘటన తర్వాత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన సతీమణి మెలానియాతోపాటు ఉపాధ్యక్షుడు జేడీవాన్స్, రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్, విదేశాంగశాఖ మంత్రి మార్కో రుబియోను అక్కడి నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి అపాయం జరగలేదన్నారు.

**వాషింగ్టన్, ఏప్రిల్ 26**

తూటాలు పేల్చిన నిందితుడు కోల్ టామోస్ అలెన్‌గా దర్యాప్తు బృందాలు గుర్తించాయి. వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ కోసం ఏర్పా టు చేసిన ఈ డిన్నర్‌లో ట్రంప్‌పైకి ఓ దుండగుడు తూటాలు పేల్చడం, సీక్రెట్ సర్వీస్, ఇతర భద్రత అధికారులు బ్యాంకెట్ హాల్లోకి అతడు ప్రవేశించడంతో వందలాది మంది అతిథులు ప్రాణభయంతో టేబుళ్ల కింద దాక్కున్నారు. ఐదు నుంచి ఎనిమిది రౌండ్ల కాల్పుల శబ్దాలు వినిపించినట్లు అక్కడున్నవారు తెలిపారు. దీంతో బ్యాంకెట్ హాల్ వెలుపల భద్రత కట్టుదిట్టం చేశారు. అయితే ఈ ఘటనపై అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, అధికారులు అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. క్షణాల్లోనే ఎంతో వేగంగా, ధైర్యంగా ప్రతిస్పందించినట్లు తెలిపారు. కాల్పులు జరిపిన వ్యక్తిని పట్టుకున్నట్లు వెల్లడించారు. వెంటనే అక్కడి నుంచి తనతో పాటు మెలానియా,

- మిగతా 2వ పేజీలో



# ఆర్టీసీ విలీనానికి ఏపీ నమూనా?

## వేగంగా కసరత్తు పూర్తి చేసేందుకు అనుసరణీయం

- ప్రక్రియ పూర్తయితే ప్రభుత్వ కేడర్‌లోకి ఆర్టీసీ ఉద్యోగులు
- తత్సమాన స్థాయి పోస్టుల్లో ఫిక్సేషన్
- డిపో మేనేజర్ స్థాయి నుంచి జీతాల పెరుగుదల
- జూనియర్ అసిస్టెంట్ కేడర్‌లోకి కండక్టర్లు

-2లో

ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం వల్ల వారి జీతాల్లో పెరుగుదల నమోదు కానుంది. అయితే, ఈ మార్పు డిపో మేనేజర్ స్థాయి నుంచే ఉండే అవకాశం కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం అనంతరం అక్కడ చోటుచేసుకున్న మార్పులను పరిశీలిస్తే ఇదే అవగతమవుతోంది.

# బెంగాల్లో గూండారాజ్

## దుండగులను కోర్టుకీడుస్తాం: మోదీ

### మహిళలకు భద్రత కల్పిస్తామని హామీ



టీఎంసీ పాలనలో పశ్చిమ బెంగాల్లో గూండారాజ్ సాగుతోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. మహిళలను వేధించే గూండాలకు తృణమూల్ ఆశ్రయమిస్తోందని ఆరోపించారు. ఆదివారం ఉత్తర 24 పరగణాల జిల్లాలోని ఠాకూర్‌నగర్, హుగ్లీ జిల్లాలోని అరామ్‌బాగ్‌లో ఎన్నికల ప్రచార సభల్లో మోదీ మాట్లాడారు.

-2లో



# ప్రజా'వాణి' వినాలి

## ఫిర్యాదుల పరిష్కారంలో రాజీ వద్దు

- ఆలస్యమైతే అధికారులదే బాధ్యత
- ప్రజావాణిపై సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- రాష్ట్ర, జిల్లా స్థాయి నుంచి రెవెన్యూ డివిజన్ స్థాయికి.. తర్వాత మండల స్థాయికి విస్తరించాలి
- ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల అధికారులకు పూర్తి అధికారం
- గడువులోగా పరిష్కారం.. ట్రాకింగ్‌కు డిజిటల్ ప్లాట్‌ఫాం

'ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలి. ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలి. సంబంధిత విభాగాలకు పంపించాలి. పరిష్కార పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలి'అని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువు ఉండాలని, ఆలస్యం జరగకూడదని చెప్పారు.

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రజాతీర్పు)**

ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. డ్యాష్ బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలని చెప్పారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎంఓ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా ఇకపై రెవెన్యూ డివిజన్ స్థాయికి, తర్వాత దశలో మండల స్థాయికి విస్తరించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా ప్రజావాణి

- మిగతా 2వ పేజీలో



# మండుతున్న ఎండలు

ఎండలు మండుతున్నాయి. ప్రజలు వేడి తో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకు మించి నమోదవుతున్నాయి. ఉదయం 9గంటల నుంచే ఎండ ప్రభావం చూపుతోందిూ. 11 నుంచి 4 గంటల వరకు బయటకు వెళ్లాలంటేనే ప్రజలే జంకుతున్నారు. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివారం 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి.

-2లో



# అణుశక్తిలో మరో ముందడుగు

## స్వదేశీ పరిజ్ఞానంతో ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ నిర్మాణం

### భారత్ చరిత్రలోనే మైలురాయి

### 133వ మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

అణుశక్తి పరిశోధనల్లో భారత్ మరో ముందడుగు వేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని కల్పకంలో ఉన్న 500 మెగావాట్ల ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ దేశ దీర్ఘకాలిక అణు వ్యూహంలో ఓ మూలస్తంభ మని, ఈ విషయంలో మన అణు శాస్త్రవేత్తలు విజయం సాధించి దేశానికి గొప్ప పేరు తీసుకొచ్చారని తెలిపారు.

-2లో



-2లో

# ఆప్ కోయిల ముందే కూసింది!

## ఏడుగురు ఎంపీల జంపింగ్‌కు అసలు ముహూర్తం రేపు!

### కేజ్రీవాల్‌కు తెలిసిపోవడంతో 24నే ముగించిన రాఘవ్

### కొన్నేళ్లుగా అమిత్‌షా తెరచాటు వ్యూహం

# జాక్‌పాట్ సర్కార్

## కాంగ్రెస్‌ను మెచ్చి ప్రజలు ఓట్లు వేయలేదు

- భాగ్యలక్ష్మి బంపర్ డ్రాలా అధికారం వచ్చింది
- ఎన్నికల ముందు జేమ్స్‌బాండ్స్‌లా బాండ్స్ రాసిచ్చారు
- పగ్గాలు చేపట్టిన తర్వాత ముఖం చాటేశారు
- హుజూర్‌నగర్‌కు చెందిన పలువురు నేతలు బీఆర్ఎస్‌లోకి కండువా కప్పి సాదర ఆహ్వానం

-2లో



కాంగ్రెస్ పార్టీకి భాగ్యలక్ష్మి బంప ర్ డ్రాలా అధికార మనే జాక్‌పాట్ కొట్టారే తప్ప, వారిని నమ్మి జనాలు ఓట్లు వేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎద్దేవా చేశారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేత పిల్లుట్ల రఘుతో పాటు హుజూర్‌నగర్ నియోజక వర్గానికి పలువురు ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

# ఆప్ కోయిల ముందే కూసింది!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (ప్రజాతీర్పు)**

ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు బీజేపీ అగ్ర నేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గట్టి షాకే ఇచ్చారు. తెరచాటు వ్యూహంతో ఏడుగురు ఆప్ ఎంపీలను తమ వైపు లాగేసి నివ్వెరపరిచారు. 'కరుడుగట్టిన నిజాయితీపరుడి'గా పేరున్న కేజ్రీవాల్‌కు కళ్లు చెవుల్లా మసలిన రాఘవ్ చద్దా, అశోక్‌కుమార్ మిత్తల్ సైతం బీజేపీలో చేరిపోవడాన్ని ఆప్ నాయకులెవరూ జీర్ణించుకోలేకపోతున్నారు. అయితే ఇది కేజ్రీకి పూర్తిగా తెలియని విషయం కూడా కాదు. ఈ ఎంపీలు ఈ నెల 28న (మంగళవారం) చేరడానికి ముహూర్తం ఖరారు కాగా.. ఆయనకు ముందే తెలిసిపోయింది. దీంతో కంగారుగా వారికి ఫోన్లు చేశారు. వారిలో కొందరు స్పందించారు. ఇంకొందరు ఫోనెత్తలేదు. దరిమిలా ముహూర్తం మారింది. వేదికా మారింది. ముందుగానే.. అంటే 24నే చద్దా, మిత్తల్, మరో ఎంపీ సందీప్ పాఠక్ విలేకరుల సమావేశం పెట్టి ఆప్‌కు రాజీనామా చేస్తున్నామని.. మొత్తం 10 మంది ఎంపీల్లో ఏడుగురు (రాజేందర్ గుప్తా, విక్రమ్‌జిత్ సాహ్నీ, హర్భజన్‌సింగ్, స్వాతి మలివాల్‌తో కలిపి) తమ పక్షాన ఉన్నందున బీజేపీలో విలీనమవుతున్నట్లు ప్రకటించారు. ఇదేదో వారం పది రోజులో, ఒకట్రెండు నెలల కసరత్తు కాదు. కొన్నేళ్లుగా అమిత్‌షా అమలు చేస్తూ వచ్చిన వ్యూహం. అలాగే ఇది వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరిగే పంజాబ్ కోసం అమలు చేసిన వ్యూహం కాదు. పూర్తిగా పార్లమెంటరీ వ్యూహం. ఈ ఎంపీల చేరిక పంజాబ్‌లో బీజేపీకి ఎంతో కొంత లాభించవచ్చు. కానీ తక్షణ ప్రయోజనం మాత్రం రాజ్యసభలో దాని బలం పెరగడం. జమిలి ఎన్నికల బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను ఎలాగైనా ఆమోదింపజేసుకోవాలని మోదీ, అమిత్‌షా గట్టి పట్టుదలతో ఉన్నారు. ప్రతి ఓటూ కీలకమైనదే. ఆ ఎంపీల చేరికతో ఇప్పుడు ఎగువ సభలో ఆ పార్టీ బలం 113కి చేరింది. 245స్థానాల సభలో మ్యాజిక్ మార్క్ 123కాగా.. ఎన్‌డీఏ సభ్యుల సంఖ్య 146కి చేరింది. కేజ్రీవాల్‌కు సన్నిహితులుగా ఉన్న ఎంపీలు బీజేపీలోకి ఫిరాయించడం సామాన్య విషయం కాదు. ఈ ఆపరేషన్‌లో హోం శాఖ (అమిత్‌షా) మిలిటరీ జనరల్ అనుకుంటే రాఘవ్ చద్దా ఫీల్డ్ కమాండర్ అని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. కేజ్రీవాల్‌కు చద్దా అత్యంత సన్నిహితుడు. పార్టీ పెట్టకముందు నుంచీ దగ్గరగా ఉన్నారు. సీఏ కావడంతో పార్టీ ఆర్థిక వ్యవహారాలన్నీ చూసేవారు. పార్టీలో నంబర్ టూ అనుకునేవారు కూడా. ఈయన రాజ్యసభలో ఆప్ పక్ష ఉపనేతగా ఉండేవారు. బీజేపీ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించేవారు. అలాంటి వ్యక్తి.. షాతో ఎలా టచ్‌లోకి వెళ్లారు? 2022లో వెలుగులోకి వచ్చిన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అప్పటి ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా, నాటి సీఎం కేజ్రీవాల్‌కు ప్రమేయం ఉందన్న ఆరోపణలు.. సీబీఐ దర్యాప్తు.. తర్వాత వారి అరెస్టులు.. జైలుపాలవడం తదితర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రధానంగా వంద కోట్ల ముడుపులు చేతులు మారాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) బహిర్గతం చేశాక.. కేసు చద్దావైపు మళ్లనుందన్న సంకేతాలు వెలువడ్డాయి. ఆ వెంటనే కుటుంబ సంబంధాల కారణంగా బాలీవుడ్, ఢిల్లీ రాజకీయ వర్గాల పలుకుబడితో ఆయనకు మోక్షమార్గం దొరికింది. కేసు గొడవలు సద్దుమణిగేదాకా.. లండన్ వెళ్లి కొద్ది నెలలు అక్కడే ఉండాలని హోం శాఖ నుంచి సమాచారం అందింది. దాంతో 2024 మార్చిలో ఆయన కంటి శస్త్రచికిత్స కోసం అక్కడకు వెళ్లారు. నెలలు గడచిపోయాయి. లోక్‌సభ ఎన్నికల ప్రచారానికీ రాలేదు. ఆప్ కార్యక్రమాలకు దూరమయ్యారు. ఆ తర్వాత పూర్తిగా 'మారిన మనిషి'గా తిరిగొచ్చారు. రాజ్యసభలో గతంలో మాదిరిగా ఆవేశపూరిత ప్రసంగాల్లేవు. బీజేపీకి, మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇదివరకు సోషల్ మీడియాలో ఆయన పెట్టిన పోస్టులన్నీ క్రమంగా మాయమవుతూ వచ్చాయి. తటస్థంగా మాట్లాడడం మొదలైంది. ఈ మార్పును ఆప్ నాయకత్వం పసిగట్టింది. రాజ్యసభాపక్ష ఉప నేత పదవి నుంచి తప్పించింది. ఆ స్థానంలో అశోక్ మిత్తల్‌ను నియమించింది. చద్దా నిశ్శబ్దంగా మిత్తల్ సహా మిగతా ఐదుగురు ఎంపీలకు గాలం వేశారు. క్రికెటర్‌గా ప్రఖ్యాతుడైన 'టర్బనేటర్' హర్భజన్‌సింగ్‌ను కేజ్రీవాల్ పంజాబ్ నుంచి రాజ్యసభకు పంపారు. అయితే ఈయన సభలో పెద్ద క్రియాశీలంగా ఉండరు. తరచూ డుమ్మా కొడతారు. ఏదైనా బిల్లుపై ఓటింగ్ జరిగితే బీసీసీఐ నుంచి ఆదేశాలు వస్తేనే హాజరవుతారని అంటారు (బీసీసీఐని శాసించేది అమిత్‌షా కుమారుడు, ఐసీసీ చైర్మన్ అయిన జై షా అన్న సంగతి తెలిసిందే). ఉపరాష్ట్రపతి ఎన్నిక జరిగినప్పుడు విపక్షాల అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 'ఆప్' మద్దతిచ్చింది. ఎన్‌డీఏ తరఫున సీపీ రాధాకృష్ణన్ బరిలో నిలిచారు. గత ఏడాది సెప్టెంబరు 9న పోలింగ్ జరిగింది. హర్భజన్ అప్పుడు ఢిల్లీలో లేరు. అంతే.. ఆప్ నుంచి కాదు.. బీసీసీఐ నుంచి ఆయనకు ఆదేశం వెళ్లింది.. వెంటనే విమానంలో ఢిల్లీ వచ్చి ఓటేసి వెళ్లిపోయారు. 24న బీజేపీలో విలీనమవుతున్నట్లు రాజ్యసభ చైర్మన్‌కు రాసిన లేఖలో ఆయన కూడా సంతకం చేశారు. హోంమంత్రి అమిత్‌షా బెంగాల్ ప్రచారంలో తలమునకలై ఉన్నారు. 27న అంటే సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగుస్తుంది. ఆ వెంటనే షా ఢిల్లీ చేరుకుంటారు. ఏడుగురు ఎంపీలూ ఆయన్ను కలిసి ఆశీర్వా దం తీసుకుంటారు. 28న ఆప్ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరుతున్నట్లు వారు ప్రకటించాలన్నది ముందస్తు ప్రణాళిక. అయితే ఈ నెల 22వ తేదీ ఉదయం.. పార్లమెంటు ప్రాంగణం నుంచి కేజ్రీవాల్‌కు ఫోన్ వచ్చింది. ఒకరిద్దరు కాదు.. ఏడుగురు ఎంపీలు జారిపోతున్నారన్న సమాచారంతో ఆయన నీరుగారిపోయారు. ఆ ఎంపీలకు వరుసగా ఫోన్లు చేశారు. కొందరు ఫోన్ తీయలేదు. కొందరు ఆయనతో మాట్లాడారు. పార్టీ మారడంలాంటిదేమీ లేదని నమ్మబలికారు. అయినా ఆ సాయంత్రానికి ఆయనలో మరిన్ని అనుమానాలు. ఈలోపు హోంశాఖ నుంచి ఆ ఎంపీలకు ఆదేశం వెళ్లింది. సోమ, మంగళవారాల దాకా వేచిచూడొద్దు.. షాను కలవాల్సిన పనిలేదు.. శుక్రవారమే ప్రకటించి చేరిపోండని దాని సారాంశం. దరిమిలా బీజేపీలో విలీనమవుతున్నట్లు లేఖపై ఎంపీలు సంతకాలు చేసేశారు. 24న చద్దా, మిత్తల్, పాఠక్ మీడియా తో విషయం చెప్పడం.. మధ్యాహ్నం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నబీన్‌ను కలిసి మిఠాయిలు తినిపించుకోవడం చకచకా జరిగిపోయాయి. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌ను ఒంటిచేత్తో గెలిపించిన వ్యక్తి సందీప్ పాఠక్. జీరోగా ఉన్న పార్టీని దశాబ్దకాలంపాటు అహర్నిశలు శ్రమించి నిర్మించారు. ప్రతి జిల్లా అధ్యక్షుడు, గ్రామస్థాయి నేత, బూత్ స్థాయి కార్యకర్త.. ఇలా అందరూ ఆయనకు తెలుసు. 117 స్థానాల పంజాబ్ అసెంబ్లీలో ఆప్ 92 సీట్లతో క్లీన్‌స్వీప్ చేసిందంటే అది ఆయన ఘనతే. అయితే ఢిల్లీలో ఆప్ పరాజయం తర్వాత.. ఆయన్ను కేజ్రీవాల్ పక్కనపెడుతూ వచ్చారు. అయినా ఆయన ఏనాడూ బహిరంగంగా స్పందించలేదు. 24వ తేదీ ఉదయం కూడా ఆయనతో కేజ్రీవాల్ ఫోన్లో మాట్లాడారు. పాఠక్ మనతోనే ఉన్నారని చెబుతూ వచ్చారు. సరిగ్గా ఉదయం 11 గంటలకు మిత్తల్‌తో కలిసి చద్దా విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. పాఠక్ హఠాత్తుగా అక్కడకు వచ్చి కూర్చోవడం చూసి కేజ్రీవాల్ బిత్తరపోయారు. చద్దా కంటే ఈయన వెళ్లిపోవడమే కేజ్రీవాల్‌కు పెద్దనష్టమని ఆప్ వర్గాలు అంటున్నాయి. ఇక ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ స్వాతి మలివాల్ ఆప్‌కు దూరంగా ఉంటున్నారు. కేజ్రీవాల్ నివాసంలో ఆమెపై దాడి జరిగినప్పటి నుంచి ఆయనపై విరుచుకుపడుతున్నారు. ఆమ్ ఆద్మీ.. పంజాబ్ పారిశ్రామికవేత్తలను రాజ్యసభకు పంపింది. ఈ ఎంపీలు బీజేపీకి 'బీ–టీం' అని అంటారు. వీరిలో ఒకరైన రాజేందర్ గుప్తా పంజాబ్‌లో ప్రసిద్ధ ట్రైడెంట్ గ్రూపు వ్యవస్థాపకుడు. జౌళి, కాగిత పరిశ్రమల ప్రముఖుడు. కేంద్రప్రభుత్వంతో సన్నిహితసంబంధాలు కలిగిన వ్యక్తి. గత ఏడాది నవంబరులో పంజాబ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. సభలో ఆయన కనిపించరు. బీజేపీని విమర్శించరు. మరో వ్యాపారవేత్త విక్రమ్‌జిత్ సాహ్నీ సామాజిక కార్యకర్త.. పద్మశ్రీ అవార్డు గ్రహీత కూడా. ఆయన కూడా అరుదుగా సభలో దర్శనమిస్తారు. చర్చల్లో పాలుపంచుకోరు. పార్టీ విప్‌లతో ఆయనకు సంబంధం లేదు. కానీ బిల్లులపై ఓటింగ్ జరిగితే పాల్గొంటారు. ఇక పంజాబ్‌లో ప్రైవేటు విద్యాసంస్థల అధినేత, లవ్‌లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ చాన్స్‌లర్ అశోక్‌కుమార్ మిత్తల్ కూడా కేజ్రీవాల్‌కు సన్నిహితుడే. చద్దాను తీసివేసి ఈయననే రాజ్యసభలో ఉపనేతగా నియమించారు. సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేసిన తర్వాత ఈయ న అధికారిక నివాసంలోనే ఈ నెల 23వరకు ఉండడం గమనార్హం. ఈనెల 15న ఈడీ మిత్తల్ ఇంటి తలుపులు తట్టింది. అంతే.. విలీన ఎంపీల జాబితాలో ఆయనా చేరిపోయారు.

## అణుశక్తిలో మరో ముందడుగు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26 (ప్రజాతీర్పు)**

ఆదివారం మన్ కీ బాత్ 133వ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ అణు రియాక్టర్‌ను పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించడం విశేషమన్నారు. పౌర అణు కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు మరిం త ముందుకు తీసుకువెళు తున్నారని.. వారి కృషి దేశ నిర్మాణానికి గణనీయమైన తో డ్పాటు అందిస్తోందని చెప్పారు. మరోవైపు పవన శక్తి ఉత్పత్తిలోనూ భారత్ చరిత్రలో మరో మైలురాయి దాటిందని చెప్పారు. దే శం ముందుకు వెళ్లాలంటే సౌర, పవన శక్తు లు చాలా ముఖ్యమన్నారు. పునరుత్పాదక విద్యుత్తు వల్ల భవిష్యత్ భద్రంగా ఉంటుందన్నారు. పవన శక్తి ఉత్పత్తిలో భారత్ ప్రపం చంలోనే నాలుగో స్థానంలో ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 56 గిగావా ట్లకు పైగా పవన శక్తిని ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. గతేడాదితో పోలిస్తే 6 గిగావాట్ల పవన శక్తి అదనంగా ఉత్పత్తి అవుతోందని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న జనాభా లెక్కల ప్రక్రియ కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని.. పౌరులందరిదీ అని మోదీ అన్నారు. ప్రతి ఒక్కరూ ఇం దులో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల నుంచి సేకరించిన సమాచా రాన్ని పూర్తిగా సురక్షితంగా, గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. భారత జనాభా లెక్కల ప్రక్రియ ప్రపంచంలోనే అతిపెద్దదని పేర్కొన్నారు. 2027 జనాభా లెక్కల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేస్తున్నట్లు వివరించారు. సిబ్బంది మొబైల్ యాప్ ద్వారా ప్రజల వివరాలు నమోదు చేస్తారని చెప్పారు. తమ సమాచారాన్ని స్వ యంగా నమోదు చేసుకునే అవకాశం కూడా ప్రజలకు ఇస్తున్నట్లు తెలిపారు.

## ప్రజా'వాణి' వినాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుసటి రోజు 2023 డిసెంబర్ 8న మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. నాటి నుంచి ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. అన్ని శాఖల అధికారులు అక్కడికక్కడే ప్రజల అర్జీలు, దరఖాస్తులను స్వీకరించి వేగవంతంగా వాటిని పరిష్కరించే చర్యలు చేపడుతున్నా రు. జిల్లా స్థాయిలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రతివారం ప్రజావాణి నిర్వహిస్తున్నారు. ప్రతిస్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలన్నారు. ఒకస్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని చెప్పారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలస్యమైతే అధికారులదే బాధ్యత అని చెప్పారు. ప్రజావాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కింది స్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు.

# జాక్‌పాట్ సర్కార్

- యాక్టర్లు, యాంకర్లకు సీఎం రేవంత్ పేరు గుర్తుకురావడం లేదు
- సీఎం ఆ ఉక్రోషంతోనే కేసీఆర్‌పై లేనిపోని విమర్శలు చేస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రజాతీర్పు)**

కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోయామని, నష్టపోయామని నల్లగొండ రైతాంగం చెబుతున్నదని పేర్కొన్నారు. 60 ఏళ్లపాటు పాలించిన కాంగ్రెస్ మూసీ నిండా మురికి నింపి గబ్బు లేపిందని మండిపడ్డారు. నల్లగొండలో ఫ్లోరోసిస్‌ను పట్టిం చుకోలేదని ధ్వజమెత్తారు. నల్లగొండలోని రామిరెడ్డి అనే రైతు నీళ్ల కోసం ఏకంగా 50కి పైగా బోర్లు వేశాడని, చివరకు చుక్కనీరు పడలేదని గుర్తుచేశారు. నీళ్లసంగతి పక్కన పెడితే ఇప్పుడా రైతు పేరు బోర్ల రామిరెడ్డిగా మారిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీలో కమల్ హాసన్‌ను మించి న నటులు ఉన్నారని, ఎన్నికల ముందు బ్రహ్మాండంగా నటించి, గ్యారెంటీ కార్డులను భద్రంగా పెట్టుకోమని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత నోగ్యారెంటీ అంటున్నారని మండిపడ్డారు. జేమ్స్ బాండ్స్‌లా మాదిరి బాండ్ పేపర్లు రాసి ఇచ్చి, ఇప్పుడు ముఖం చాటేశారని మండిపడ్డారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇంట్లో మొదలైన తమ పార్టీ ప్రయాణం 25 ఏళ్లు పూర్తి చేసుకుందని, 14 ఏళ్లు ఉద్యమ పార్టీగా, రాష్ట్ర ఏర్పాటు తర్వాత పదేళ్ల పాలక పక్షంలో ఉందని కొనియాడారు. రెండున్నరేళ్లుగా ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నదని వివరించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రితో సహా కొంతమంది తమకు సరైన గుర్తింపు రావడం లేదనే కేసీఆర్‌ను విమర్శిస్తూ కాలం వెళ్లదీస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ష్ట023 సాధారణ ఎన్నికల కంటే పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలం పెరిగిందని స్పష్టం చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి పేరు గుర్తురాక ఒక యాంకర్ మంత్రిశ్రీధర్‌బాబు పేరును ప్రస్తావించారని కేటీఆర్ గుర్తుచేశారు. యాక్టర్లు, యాంకర్లు మాత్రమే కాదు చివరికి ప్రజలు కూడా సీఎం రేవంత్‌రెడ్డి పేరు ఎత్తేందుకు సిద్ధంగా లేరని ఎద్దేవా చేశారు. ఎవరూ తనను గుర్తు పట్టలేదన్న ఉక్రోషంతోనే రేవంత్‌రెడ్డి ప్రతిరోజు కేసీఆర్ పైన అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కేవలం కేసీఆర్‌ను ఏదో నాలుగు మాటలు అని పైశాచికానందం పొందితే వార్తల్లో వస్తామన్న తాపత్రయంతోనే ఇదంతా చేస్తున్నారన్నారు. స్కైరూట్ కంపెనీని తీసుకొచ్చిందే బీఆర్ఎస్ అని, కాంగ్రెస్ నేతలు ఇప్పుడా కంపెనీకి రిబ్బన్ కట్ చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి, రెండున్నర సంవత్సరాలు దాటినా వాటిని కనీసం ప్రస్తావించడం లేదని నిప్పులు చెరిగారు. గ్యారెంటీ కార్డుల పేరు చెప్పి, ప్రజలందరికీ రంగుల చిత్రం చూపించి మోసం చేశారని దుయ్యబట్టారు. జేమ్స్ బాండ్ల మాదిరి బాండ్ పేపర్లు రాసిన వారిని చూసి ఇప్పుడు జనం నవ్వుతున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ పైన మళ్లీ కుట్రలు ప్రారంభమయ్యాయని, అన్ని తెలంగాణ వ్యతిరేక శక్తులు మెల్లగా ఏకమవుతున్నాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఎవరు ఎన్ని రకాల కుట్రలు పన్నినా, రానున్న శాసనసభ ఎన్నికల్లో తమదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. పార్టీలు మారిన తర్వాత ఏ నాయకుడికి ఉనికి ఉండదని, హుజూర్‌నగర్‌లో పార్టీ మారిన ఓ ఎమ్మెల్యే కనీసం తన సొంత గ్రామంలో కనీసం సర్పంచ్ అభ్యర్థిని కూడా గెలిపించుకోలేని పరిస్థితికి దిగజారిపోయారని ఎద్దేవా చేశారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరిన పిల్లుట్ల రఘు గులాబీ కండువా కప్పి కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు. నల్లగొండ జిల్లాలో ఉన్న ఫ్లోరోసిస్ సమస్యను 60 ఏళ్లలో కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పట్టించుకోలేదని గుర్తుచేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ చొరవ తీసుకుని మిషన్ భగీరథ అమలు చేశారని, తద్వారా ఫ్లోరైడ్ రక్కసిని తరిమికొట్టారు. జిల్లా రైతాంగం నీళ్ల కోసం వందల బోర్లు వేసి అష్టకష్టాలు పడే పరిస్థితి నుంచి, కేసీఆర్ వ్యవసాయానికి పుష్కలంగా సాగునీరు అందించారని కొనియాడారు. యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానాన్ని చరిత్రలో నిలిచిపోయేలా రూ.1800 కోట్లతో అత్యద్భుతమైన పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రాలో కరువు కాటకాలతో ఇబ్బంది పడిన జిల్లా, ఇప్పుడు అత్యధిక ధాన్యం పండించే స్థాయికి వచ్చిందని వివరించారు. తమ పాలనలోనే నల్లగొండకు మూడు మెడికల్ కాలేజీలు, మిర్యాలగూడలో రూ.35 వేల కోట్లతో అల్ట్రా మెగా పవర్ ప్రాజెక్ట్ వచ్చిందని వెల్లడించారు. కోదాడలో చివరి మడికి నీరు వస్తుందంటే, అందుకు కారణం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం ఎత్తిపోతలేనని పేర్కొన్నారు. కేసీఆర్ అప్పులు చేసి, తమ ప్రభుత్వంపై భారం వేశారంటున్న కాంగ్రెస్ నేతలు, కేసీఆర్ తీసుకొచ్చిన ప్రతి రూపాయితోనే తెలంగాణను అభివృద్ధి చేశారన్న సంగతిని గుర్తించాలని హితవు పలికారు. కేసీఆర్ చేసిన అప్పే తెలంగాణకు పెట్టుబడిగా మారిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 3,70,000 కోట్ల రూపాయల అప్పు తీసుకువచ్చిందని, కానీ.. ఇప్పటిదాకా ఒక్క ఇటుక కూడా పేర్చలేదని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టులకు ఇచ్చే కమిషన్లకే ఖర్చు పెట్టారని మండిపడ్డారు. రెండున్నర సంవత్సరాలుగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి మూటలు మోయడం తప్ప చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు దాన వీర శూరకర్ణ అని, ఎన్నికల తర్వాత కుంభకర్ణ అంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలంగాణ ప్రజల చేతుల్లో సీఎం వీపు చింతపండు అయితదని చెప్పుకొచ్చారు. –వచ్చే ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసే ఎన్నికలంటూ అభివర్ణించారు.

## మండుతున్న ఎండలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 26 (ప్రజాతీర్పు)**

కెరమెరి మండలంలో అత్యధికంగా 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. ఆసిఫాబాద్‌లో 43.8, సిర్పూర్(టి)లో 43.7, దహెగాంలో 43.5, రెబ్బెనలో 43.3, కాగజ్‌నగర్, తిర్యాణి, వాంకిడి మండలాల్లో 43.1, జైనూర్‌లో 42.8, పెంచికలపేటలో 42.7, కౌటాలలో 42.4 బెజ్జూరు లో42.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భానుడి తాపానికి తోడు గాలిలో తేమ శాతం తగ్గుతుండడంతో వేడిగాలులు, తీవ్రమైన ఉక్కపోతలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎండ వేడిమి నుంచి తప్పించుకునేందుకు బయటకు వచ్చే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎండలు మండుతుండడంతో భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు ఉదయం, సాయంత్రం సమయాల్లో మాత్రమే పనులు చేస్తున్నారు. వేడి నుంచి బయట పడేందుకు ప్రజలు శీతలపానీయాలను ఆశ్రయిస్తున్నారు. ఉక్కపోతకు తట్టుకోలేక ప్రజలు కూలర్లు, ఏసీలు పెట్టుకుని ఉపశమనం పొందుతున్నారు. వేసవిలో లేత రంగులో ఉండే వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం మంచిది.. నల్లని, ముదురు రంగులో ఉండే దుస్తులను ధరించవద్దు తేలికపాటి ఆహారం మితంగా తీసుకోవాలి. నీళ్లు ఎక్కువగా తాగాలి. ఉష్ణోగ్రత్తల నుంచి రక్షించుకోవాలటే బయటకు వెళ్లేటప్పుడు తలపై క్యాప్, తెల్లని వస్త్రాన్ని ధరించాలి. ఎండ వేడికి శరీరం డీహైడ్రేట్ అవుతుంది. కాఫీ, టీ ఎక్కువగా తాగకూడదు. అల్కహాల్‌కు పూర్తిగా దూరంగా ఉండాలి. వాటికి బదులు నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయ, కీర దోసకాయ, పండ్లు అధికంగా తీసుకోవాలి. చల్లటి వాతావ రణంలో ఎక్కువ సేపు గడిపేందుకు ప్రయత్నించాలి. ఉష్ణోగ్రతలు తగ్గే వరకు చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, గుండె జబ్బులు, మధుమేహం, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలి. వడదెబ్బకు గురైనప్పుడు సరైన చికిత్స, చర్యలు తీసుకొకపోతే మనిషి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. వడదెబ్బ తగిలిన వ్యక్తికి అధిక జ్వరం, తలనొప్పి, వాంతులు, స్పృహ కోల్పోవడం, శ్వాస తీసుకొవాడంలో ఇబ్బంది, మూర్ఛ, వికారం, చర్మం ఎర్రబడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే ఆ వ్యక్తికి గాలి తగిలేలా చర్యలు తీసుకోవాలి. ఓఆర్ఎస్ ఇవ్వాలి. ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

## ఆర్టీసీ విలీనానికి ఏపీ నమూనా?

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (ప్రజాతీర్పు)**

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం చాలా క్లిష్టమైనది. దీనికి సంబంధించిన కసరత్తుకు భారీగా సమయం పట్టే అవకాశం ఉంది. కానీ, ఏపీలో విలీన ప్రక్రియ జరిగినందున, అక్కడి ప్రక్రియనే అనుసరిస్తే జాప్యం జరగదు. గతంలో ఉమ్మడి ఆర్టీసీలో భాగమైనందున, రెండు ఆర్టీసీల్లో పెద్ద తేడా లేదు. దీంతో ఇక్కడ కూడా ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కోసం ఏపీ మోడల్‌నే అనుసరించే అవకాశం ఉంది. ప్రభుత్వంలో విలీనం జరిగినప్పుడు ఆర్టీ సీలోని ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల కేడర్‌లో ఫిక్స్ చేస్తారు. ఆర్టీసీ పోస్టుకు సరిసమానమైన ప్రభుత్వ పోస్టుల్లో కలిపేస్తారు. సరిసమాన పోస్టు లేనప్పుడు కాస్త అటూ ఇటూగా ఉన్న కేడర్‌తో అనుసంధానిస్తారు. ఆర్టీసీలో మేనేజింగ్ డైరెక్టర్ తర్వాత, పెద్ద పోస్టు అంటే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ)దే. ఈ పోస్టును అదనపు కమిషనర్ కేడర్‌గా మార్చారు. రీజినల్ మేనేజర్ పోస్టును జాయింట్ కమిషనర్ స్థాయిగా, డివిజినల్ మేనేజర్ (డిప్యూటీ మేనేజర్) పోస్టును డిప్యూటీ కమిషనర్ స్థాయిగా, డిపో మేనేజర్ పోస్టును అసిస్టెంట్ కమిషనర్ స్థాయిగా ఖరారు చేశారు. అసిస్టెంట్ మేనేజర్ స్థాయి నుంచి ఆ పైస్థాయి పోస్టులకు గెజిటెడ్ హోదా కల్పించారు. ప్రభుత్వంలో డ్రైవర్ పోస్టు ఉన్నందున ఆర్టీసీ డ్రైవర్‌ను డ్రైవర్ స్థాయిగానే పరిగణిస్తున్నారు. కానీ, ప్రభుత్వంలో కండక్టర్ పోస్టు లేనందున, కండక్టర్ పోస్టును జూనియర్ అసిస్టెంట్ స్థాయిగా గుర్తించారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగులను ఫిక్స్ చేసిన తర్వాత ఆ స్థాయి స్కేల్ వర్తింపజేస్తారు. దీంతో ప్రభుత్వ స్కేల్‌కు ఆర్టీసీ ఉద్యోగుల జీతాలు పెరుగుతాయి. కానీ, ఆర్టీసీలోని ఈడీ, ఆర్ఎం, డీవీఎం, చీఫ్ మెకానికల్ ఇంజినీర్ (సీఎంఈ), చీఫ్ పర్సనల్ మేనేజర్ (సీపీఎం), చీఫ్ మెడికల్ ఆఫీసర్, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (సీటీఎం), విజిలెన్స్ డైరెక్టర్, డిప్యూటీ మెకానికల్ ఇంజినీర్, సీనియర్ మెడికల్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్స్, విజిలెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి వరకు జీతాలు ప్రస్తుతం ప్రభుత్వంలోని సమానమైన స్థాయి పోస్టుల కంటే ఎక్కువ ఉన్నాయి. దీంతో ఈ పోస్టుల జీతాల పెరుగుదల ఉండదు. ఆ తర్వాత ఉన్న డిపో మేనేజర్ పోస్టు నుంచి జీతాల పెరుగుదల నమోదవుతుంది. తక్కువ స్కేల్‌తో ఉన్న ఆర్టీసీ పోస్టుల జీతాలను ప్రభుత్వ స్కేల్‌కు సమానంగా పెంచుతున్నప్పుడు, ఎక్కువ జీతాలున్న పోస్టులను ప్రభుత్వ స్కేల్‌కు సమానం చేయాలంటే తగ్గించాల్సి ఉంటుంది. కానీ, ఏపీలో అలా తగ్గించకుండా ఉన్నది ఉన్నట్టుగా స్థిరీకరించారు. తదుపరి పీఆర్ సీలతో ప్రభుత్వ కేడర్ స్కేల్ పెరిగి ఆర్టీసీ అధికారుల జీతాల కంటే ఎక్కువైనప్పుడే పెంచుతారు. అప్పటి వరకు కేవలం ఇంక్రిమెంట్లను మాత్రమే జత చేస్తారు.

## బెంగాల్లో గూండారాజ్

**కోల్‌కతా, ఏప్రిల్ 26**

"క్రూరమైన తృణమూల్ ప్రభుత్వం మహిళలను హింసించే గూండాలకు అండగా నిలుస్తోంది. ఈ అరాచకాలను ఇకపై సహించబోమని చెప్పాల్సిన సమ యం వచ్చింది" అని అన్నారు. మహిళల భద్రతకు బీజేపీ కట్టుబడి ఉందని చెప్పా రు. సందేశ్‌కాళీ బాధితురాలు రేఖా పాత్ర, ఆర్జీ కర్ బోధనాసుపత్రి బాధితురాలైన వైద్యురాలి తల్లి రత్న దేవనాథ్‌కు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ టికెట్లిచ్చిందని ఆయన గుర్తు చేశారు. పొరుగు దేశాల్లో మత హింసను తట్టుకోలేక వలస వచ్చినవారికి సీఏఏ కింద భారత పౌరసత్వం కల్పిస్తామని పునరుద్ఘాటించారు. ఈ విషయంలో తృణమూల్ చెప్పే అబద్ధాలను నమ్మొద్దని ఆయన కోరారు. మహిళలపై అత్యాచారాలు, హింసకు పాల్పడే దుండగులను మే 4 తర్వాత రాబోయే బీజేపీ ప్రభుత్వం న్యాయస్థానం ముందు నిలబెడుతుందని మోదీ స్పష్టం చేశారు. "బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఎప్పుడో ఖాయమైంది. రెండో దశ పోలింగ్ ఆ విజయాన్ని సుస్థిరం చేస్తుంది. తొలి దశలో 93 శాతానికి పైగా ఓటింగ్ నమోదు కావడంతో తృణమూల్ అహం దెబ్బతిన్నది. ఆ పార్టీ ఇప్పుడు 'మా, మాటీ, మానుష్' గురించి మాట్లాడడం మానేసింది. ఎందుకంటే వారి అరాచక పాలనలో మా (అమ్మ) కన్నీరు పెడుతోంది. మాటీ (భూమి)ని ముఠాలు, చొరబాటుదారులకు అప్పగించారు. మానుష్ (ప్రజలు) ఉద్యోగాలు, ఉపాధి కోసం వలస పోవాల్సిన దుస్థితి దాపురించింది" అని ఆక్షేపించారు. "మేం అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ పథకాలన్నింటినీ బెంగాల్‌లో అమలు చేస్తామన్నారు. ఈ దిశగా తొలి కేబినెట్ భేటీలోనే నిర్ణయం తీసుకుంటాం" అని ప్రకటించారు. ప్రధాని మోదీ బెంగాల్ ఠాకూర్ నగర్‌లో ఠాకూర్‌బారీ ఆలయంలో పూజలు చేశారు. కోల్‌కతాలో ప్రఖ్యాత ఢన్‌ధానియా కాళీ ఆలయాన్నీ దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సమీపంలోని దుకాణంలో పూజా సామగ్రి కొనుగోలు చేశారు. అనంతరం ఉత్తర కోల్‌కతాలో భారీ రోడ్ షోలో పాల్గొన్నారు.

## ట్రంప్ డిన్నర్‌లో కాల్పులు

జేడీవాన్స్, క్యాబినెట్ సభ్యులందరినీ తరలించినట్లు తెలిపారు. తామంతా సురక్షితం గా ఉన్నామని ట్రంప్ పేర్కొన్నారు. అయితే దాడి సమయంలో హిల్టన్ హోటల్‌లోనే తాను ఉన్నాని, ఈ ఘటన జరగడం భద్రతా వైఫల్యమేనని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్ తెలిపారు. ఈ మేరకు ఆ హోటల్ నుంచి వీడియో విడుదల చేశారు. తాను ఎప్పుడు అమెరికాకు వెళ్లినా హిల్టన్‌లోనే బస చేస్తానని తెలిపారు. కట్టుదిట్టమైన భద్రత ఉండే ఆ హోటల్‌లో జరుగుతున్న అధ్యక్షుడి కార్యక్రమంలో కాల్పులు చోటుచేసుకోవడం భద్రతా వైఫల్యమేన న్నారు. ప్రపంచంలో యుద్ధాలు ఎక్కువ అవ్వడం వల్ల శాంతి కరువైందని తెలిపారు. అందుకే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న అన్ని యుద్ధాలు ఆగాలని ఆకాంక్షించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ డిన్నర్ పార్టీలో కాల్పులు జరిపిన నిందితుడు టా మోస్ అలెన్ విద్యావంతుడని, మంచి మెకానికల్ ఇంజినీర్ అని భద్రతా బలగాల విచా రణలో తేలింది. యువకుడు కాలిఫోర్నియాలోని టోరెన్స్ ప్రాంత వాసిగా అని తెలి సింది. అతడు కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. 2017లో కాల్టెక్‌లో అతడు వీల్‌చైర్స్‌కు ఎమర్జెన్సీ బ్రేక్ అమర్చి శాస్త్రవేత్తలను ఆకట్టుకున్నాడు. యువకుడి ఆవిష్కర ణను చూసి అక్కడి మీడియా వేనోళ్ల కొనియాడింది. తర్వాత, యువకుడు కాలిఫో ర్నియా స్టేట్ వర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో మాస్టర్స్ పూర్తిచేశాడు.

# జిల్లాలో ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 26**

శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలకు సతీ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం అయిన శ్రీ వాసవి మాత జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం కుంకుమ పూజ, సాయంత్రం ఊరేగింపు, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ దంపతులకు దేవాదాయ శాఖ అధికారి, ఆలయ అర్చకులు, ఆర్యవైశ్య ప్రముఖులు స్వాగతం పలికారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శ్రీ వాసవి జయంతి వేడుకలకు కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, ఈ – డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, ఆర్యవైశ్య ప్రముఖులు సిరిపురం రాజేశం, కటకం హరీష్, చిలువేరు శ్రీనివాస్, ముక్త శ్రీనివాస్, మాదంశెట్టి సత్యనారాయణ, కొత్త రాజేశం, కేశెట్టి వంశీకృష్ణ, వాసవి క్లబ్ మంచిర్యాల ప్రతినిధులు హాజరై శ్రీ వాసవి మాత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఆర్యవైశ్య ప్రముఖులు, వాసవి క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## చింతకుంటలో ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 26**

కొత్తపల్లి మండలం చింతకుంటలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను శ్రీ వాసవి ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం చింతకుంట సంఘ నాయకులు, కులస్తులు, మహిళలు భక్తి శ్రద్ధలతో ఘనంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సంఘ నాయకులు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి త్యాగం, ధర్మనిష్ఠ, ఆత్మగౌరవం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అహింసా సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిన మహనీయురాలిగా వాసవి మాత చరిత్ర తరతరాలకు ఆదర్శమని కొనియాడారు. సమాజంలో ఐక్యత, సనాతన విలువల పరిరక్షణ, మహిళా గౌరవం కోసం వాసవి మాత జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఇట్టి కార్యక్రమములో గుండా ప్రభాకర్, గట్టు మహేష్, కంకణాల అనిల్ కుమార్, తాటి పెల్లి వేణు గోపాల్, భూపతి శ్రీనివాస్, బొల్లం సంతోష్, చిదురాల రమేష్, చెట్ల లక్ష్మీనారాయణ, పడకంటి శ్రీనివాస్, కంకణాల కార్తీక్, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## బి ఆర్ యస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కూకట్పల్లి, ఏప్రిల్ 26(ప్రజాతీర్పు)**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం రేపు అనగా 27- 4- 2026 సోమవారం బి ఆర్ యస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వం లో రేపు ఉదయం 9 గంటలకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల లో పార్టీ జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని పిలుపు నివ్వటం జరిగింది...

## మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళనం కరపత్రల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా



**మంథని, ఏప్రిల్ 26 (ప్రజాతీర్పు)**

మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళనం కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళన అధ్యక్షులు కర్నె హరిబాబు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కర్నె హరిబాబు మాట్లాడుతూ.. ఈ నెల 29న మంథని కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించబడనున్న విరాట్ హిందూ సమ్మేళనానికి హిందువులందరు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే విశ్వహిందూ పరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ మంథని ఖండ కార్యవాహ గర్రెపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సమాజంలో ఐక్యత, ధార్మిక చైతన్యం పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. "గడప లోపల కులం గడప దాటితే హిందువులం" అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రపురి విరాట్ హిందూ సమ్మేళన సమితి సభ్యులు కనుకుంట్ల స్వామి, మాడిశెట్టి సురేందర్, మాడిశెట్టి సుదర్శన్, బొడ్డు సతీష్, దువ్వ తిరుపతయ్య, లింగం శంకర్, కొమురవెల్లి హరీష్, నామని నగేష్, తూర్పాటి రాము, కొమురవెల్లి కిరణ్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, రాజమౌళి గౌడ్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎవరికైనా కఠినంగా శిక్షలు ఉంటాయి



**(వేణు, ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల ) ఏప్రిల్ 26**

ఆదివారం సాయంత్రం సమయంలోశ్రీయుత గౌరవ జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు బోయినపల్లి మండలంలోని వెంకటరావుపల్లి మరియు బోయినపల్లి గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 15 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిని పట్టుకుని వారి మీద కేసు నమోదు చేయనైనది అని బోయినపల్లి ఎస్సై చీ. రమాకాంత్ గారు తెలిపారు.

## ఆ రెబల్ ఎంపీలపై వేటు వేయండి.. రాజ్యసభ చైర్మన్‌కు ఆప్ విజ్ఞప్తి

తమ పార్టీని వీడి బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటించిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలపై అనర్హత వేటు వేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ చైర్మన్‌ను కోరింది. ఈ మేరకు ఆయనకు పిటిషన్ సమర్పించినట్టు ఆదివారం ఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తెలిపారు. ఆ ఏడుగురు ఎంపీలు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఉల్లంఘించారని



## నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించచన భవేశ్ మిశ్రా

**ఖానాపూర్,ఏప్రిల్ 26 (ప్రజా తీర్పు ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 13 మంది ఐఏఎస్ లను బదిలీ చేస్తూ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు నిర్మల్ జిల్లా నూతన పాలనాధికారిగా భవేశ్ మిశ్రా కలెక్టరేట్లోని తన చాంబర్లో ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ముందుగా జిల్లాకు చేరుకున్న నూతన కలెక్టర్ కు పూర్వపు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు,కిషోర్ కుమార్ లు,వివిధ శాఖల అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.పూర్వపు కలెక్టర్ అభిలాష అభినవ్ ను బదిలీ చేస్తూ ఇంటర్మీడియట్ బోర్డ్ సెక్రటరీగా నియమించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్ భావేష్ మిశ్రా దంపతులు

**(కపిల్ వాగ్మారే, ప్రజా తీర్పు బైంసా) ఏప్రిల్ 26**




నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కుటుంబీకులతో కలిసి ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందించారు. కలెక్టర్ వెంట ఆలయ ఏఈఓ గంగ ప్రసాద్, ఆలయ అధికారులు, పండితులు తదితరులు ఉన్నారు.



## కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు, కరీంనగర్) ఏప్రిల్ 26**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి జయంతిని నిర్వహించాలని నిర్ణయించడంతో, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో ఈరోజు శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు అధికారికంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై శ్రీ వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్డీవో మహేశ్వర్‌తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొని ప్రభుత్వ తరఫున జయంతి వేడుకలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన ఈ వేడుకలు జిల్లాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కటకం వెంకటరమణ, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ, వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవాలయ చైర్మన్ చిట్టి మల్ల శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు చిదుర సురేష్ పాల్గొన్నారు.

## బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న నూతన కలెక్టర్ దంపతులు

**నిర్మల్ , ఏప్రిల్ 26(ప్రజాతీర్పు )**



నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఆయన సతీమణి ఇలా త్రిపాఠి ఆదివారం బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందించారు.

# జన గణనలో భాగంగా స్వీయ గణన ప్రారంభం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఏప్రిల్ 26**



జనగణన-2027లో భాగంగా ఆదివారం రోజున స్వీయ గణన ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జనగణన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణనను 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, 2వ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరగనున్న నేపథ్యంలో ఆదివారం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, తాను వివరాలను పోర్టల్ లో నమోదు చేశానని, జిల్లాలో దాదాపు 1 వేయి మంది తమ వివరాలను నమోదు చేశారని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో https://sc.census.gov.in వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నెంబర్ వినియోగించాలని, ఇండ్ల గణనకు సంబంధించి 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి రివ్యూ ద్వారా పరిశీలించుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలు నింపిన తరువాత సబ్మిట్ చేయడంతో హెచ్ అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల సంఖ్యతో ఐ.డి. వస్తుందని, ఈ సంఖ్యను నమోదు చేసి భద్రపరచుకోవాలని తెలిపారు. మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన అధికారులు కార్యక్రమంలో భాగంగా ఇంటికి వచ్చినప్పుడు ఈ నెంబర్ ను అందించాలని తెలిపారు. ఆ సమయంలో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే ఎన్యుమరేటర్ ద్వారా సవరించుకోవచ్చని తెలిపారు. జన గణన కొరకు అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కర్మాగారం బాధితులకు డబ్బులు ఇప్పించాలి

### ఎమ్మెల్యే మాట తప్పొద్దు : వ్యాల్ల హరీష్ రెడ్డి

**గోదావరిఖని ఏప్రిల్ 26( ప్రజా తీర్పు):**

రామగుండం ఎరువుల కర్మాగారం (ఆర్ఎఫ్‌సీఎల్)లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి డబ్బులు వసూలు చేసిన దళారుల నుంచి బాధితులకు సొమ్ము ఇప్పించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి డిమాండ్ చేశారు.రెండున్నరేళ్లుగా సమస్యను పరిష్కరిస్తామని చెప్పి మాట దాటవేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ వెంటనే స్పందించాలని కోరారు.గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్ఎఫ్‌సీఎల్ బాధితుల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచిన రాజ్ ఠాకూర్ ఇప్పుడు వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. దళారులను జైలుకు పంపించి బాధితులకు డబ్బులు ఇప్పిస్తామని గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఉద్యోగాలు వస్తాయని నమ్మి పలువురు బాధితులు భూములు, స్థలాలు అమ్మి, కుటుంబ సభ్యుల నగలు తాకట్టు పెట్టి దళారులకు డబ్బులు ఇచ్చారని గుర్తు చేశారు.బాధితుల డబ్బులతో గోదావరి ఒడ్డున 18 ఎకరాల భూమి కొనుగోలు జరిగిందని, దానికి లేఅవుట్ అనుమతులు కూడా



ఇప్పించారని ఆరోపించారు. బాధితులకు డబ్బులు ఇప్పించకుండా అలాంటి పనులు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు.ఈ అంశంలో ప్రభుత్వం, ఎమ్మెల్యేను వదిలిపెట్టేది లేదన్నారు. అవసరమైతే బాధితులతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర పెట్రోలియం శాఖ అధికారులను కలుస్తామని తెలిపారు. ఇంకా స్పందించకపోతే గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట టెంట్ వేసుకుని నిరసన చేపడతామని హెచ్చరించారు.వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అప్పటికి బాధితులకు పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్మిక సంఘ ప్రతినిధులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.




## జనసేన పార్టీ లోకి కూకట్ పల్లి డివిజన్ యువత చేరిక:

**కూకట్పల్లి, ఏప్రిల్ 26(ప్రజాతీర్పు)**

కెపిహెచ్బి కాలనీ 5 వ జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ చేసే మంచి పనులు వారి ఆశయాలు , పార్టీ సిద్ధాంతాలు నచ్చి కుకట్ పల్లి నియోజకవర్గం అడక్ కమిటీ సభ్యులు వేముల మహేష్ ఆధ్వర్యంలో కుకట్ పల్లి డివిజన్ నుండి యువత జనసేన పార్టీలో చేరారు, వారిని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ప్రేమకుమార్ పార్టీ కండువాని వేసి పార్టీ లో కి ఆహ్వానించారు .చేరిన వారు రోహిత్ గౌడ్ ,సాయి శ్రవణ్,భాను ప్రకాష్,రోహన్,సాయి పవన్ తేజ్, భరత్,గణేష్,వర్షిత్ తదితరులు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ యువతకి పార్టీ లో మంచి గుర్తింపు ఉంటుందని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తే మంచి నాయకులుగా ఎదుగుతారని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు కొల్లా శంకర్, రణదీప్, గుణ శేఖర్ తదితరులు.

## వడదెబ్బతో అవస్థత సకాలంలో 108 సిబ్బంది ప్రాణాలు కాపాడారు.

**(కపిల్ వాగ్మారే, ప్రజా తీర్పు భైంసా) ఏప్రిల్ 26**

నిర్మల్ జిల్లా భైంసా మండలంలో వడదెబ్బతో అస్వస్థతకు గురైన ఒక మహిళను 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో స్పందించి ప్రాణాపాయం నుంచి తప్పించారు.వానల్పాడ్ గ్రామానికి చెందిన జాదవ్ వర్ష అనే మహిళ మొక్కజొన్న కోత పనులకు వెళ్ళినప్పుడు తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బకు గురైంది. దీంతో ఆమె వాంతులు చేసుకుని అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. కుటుంబ సభ్యులు వెంటనే 108కు సమాచారం అందించడంతో, అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలికి తక్షణ చికిత్స అందించారు. మెడికల్ టెక్నీషియన్ పూజారి లక్ష్మణ్ ఆక్సిజన్, లవణ ద్రావణాలు అందిం చడంతో ఆమె పరిస్థితి మెరుగుపడింది. సకాలంలో స్పందించిన అంబులెన్స్ సిబ్బంది చర్యల వల్ల మహిళ ప్రాణాపాయం నుండి బయటపడింది. అనంతరం ఆమెను సమీప ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి కుటుంబ సభ్యులు 108 సిబ్బంది సేవలను ప్రశంసించారు.






## ప్రజా పాలన తెలంగాణ - ప్రభుత్వం షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ మేడ్చేల్ - మల్కాజ్ గిరి జిల్లా

### హాస్టల్ బాట – మీ పిల్లల ప్రగతికి బంగారు బాట

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఏప్రిల్ 26**

మేము అందించే సౌకర్యాలు సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఘట్కేసర్ లో డిస్ట్రిక్ట్ ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ -జీ.వినోద్ కుమార్. ఘట్కేసర్ లో ఎస్సీ బస్తీలో ఉన్నటువంటి చదువుకునే పిల్లలను హాస్టల్లోనికి పంపించాలని హాస్టల్ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిడి వినోద్ కుమార్ వినోద్ కుమార్ నేరుగా తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వారి పిల్లలను హాస్టల్ లో చేర్పించండి. మంచి భవిష్యత్తు విజ్ఞానవంతులుగా చేయడానికి గవర్నమెంట్ సదుపాయాలు విరివిగా ఉన్నాయని వారికి చెప్పడం జరిగింది. దానికి తల్లిదండ్రులు సానుకూలంగా స్పందిస్తూ మా పిల్లలను మీ హాస్టల్లోనికి పంపడానికి మేము సిద్ధంగా ఉన్నా మని తెలియజేస్తున్నారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి జీ వినోద్ కుమార్ మరియు అసిస్టెంట్ ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ గోపీచంద్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ధాన్య నాయక్ కాంతి రెడ్డి మహేష్ లక్ష్మయ్య కృష్ణ ఊర్మిళ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో వాసవి మాత జయంతి వేడుకలు..

### అవోపా మేడ్చల్ జిల్లా కమిటీ మజ్జిగ పంపిణీ

**కూకట్పల్లి, ఏప్రిల్ 26(ప్రజా తీర్పు)**

శ్రీ వాసవి మాత జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆర్యవైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి జోన్ ఆల్విన్ కాలనీ ఫేజ్.01 బస్ స్టాప్ వద్ద బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి వొలిశెట్టి సురేష్ కుమార్, కోశాధికారి ఆదిమోలు సతీష్ కుమార్ , హైదరాబాద్ జోన్ కోశాధికారి ఏం.వెంకటేష్ లు ముందుగా వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహించాలని జీవో విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అదే విధంగా సహకరించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతకు సురేష్ కుమార్, సతీష్ లు అవోపా మేడ్చల్ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బాటసారులకు మజ్జిగను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దారం వెంకటేష్ , పబ్బా శ్రవణ్ కుమార్, సాయి రాఘవేంద్ర, పవన్ కుమార్, పొలిశెట్టి సతీష్, టి.గురు ప్రసాద్, భరత్ గుప్త, కృష్ణ కిషోర్, వేణు, ఏ.శ్రీనివాస్, రాము, అమరవాది యాదగిరి, ఎల్లకొండ జయకుమార్ గుప్త తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు నిధుల విడుదల చేయలని కేంద్రమంత్రిని కలిసిన ఖానాపూర్ బీజేపీ కౌన్సిలర్ లు

### . ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్,10 వర్డ్ కౌన్సిలర్ సింధుజ ప్రకాష్ గౌడ్

**ఖానాపూర్,ఏప్రిల్ 26 (ప్రజా తీర్పు)**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితీష్ రాథోడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని కేంద్ర మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి,ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని కోరిన ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపూర్ పురపాలక సంఘం ఏర్పడి 10 సంవత్సరాలలో ఉపాధి హామీ పథకాన్ని కోల్పోయిన వారికి ఉపాధి కల్పించగలరని మనవి చేస్తూ అలాగే నూతన పురపాలక సంఘ భవనం నిర్మాణానికి,నూతన గ్రంథాలయ భవనం నిర్మాణానికి,నూతన ప్రభుత్వ డిగ్రీ పీజీ కాలేజీ ఏర్పాటు చేయించాలని,అలాగే 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు గురించి ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీకి నిధులు మంజూరు చేయించాలని వినతి పత్రాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు,సింధుజ ప్రకాష్ గౌడ్,బొప్పరపు సత్యవతి,గుమ్ముల ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సాహితి వివాహానికి దాతల అండ

### రూ.31,125 ఆర్థిక సహాయం అందజేత

**గోదావరిఖని, ఏప్రిల్ 26 ( ప్రజా తీర్పు):**

గోదావరిఖని వినోబా నగర్‌కు చెందిన సాహితి వివాహానికి పలువురు దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు. ఆలయ ఫౌండేషన్ సభ్యులు ఐత శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం రూ.31,125 సేకరించి బాధిత కుటుంబానికి అందజేశారు.భారత ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ నరహరి ఐఏఎస్ మార్గదర్శకత్వంలో దాతలు స్పందించి మానవత్వాన్ని చాటారని నిర్వాహకులు తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ గోడిశెల పుష్ప ముఖ్య అతిథిగా పాల్గొని సహాయాన్ని అందజేశారు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు సమాజం అండగా నిలవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ఇంకా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో పలువురు దాతలు, స్థానికులు పాల్గొన్నారు.




## బడిబాట కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ షోయబ్ హుస్సేన్

**ఖానాపూర్,ఏప్రిల్ 26(ప్రజా తీర్పు)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్,కాలేజ్ ఆధ్వర్యంలో 6వ వార్డులో నిర్వహించినటువంటి బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ షోయబ్ హుస్సేన్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ ప్రాంతంలోని మైనారిటీ సోదరులు తమ పిల్లలను మైనారిటీ పాఠశాలలో చేర్పించవలసిందిగా కోరారు.5వ తరగతిలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, అలాగే 6,7,8 తరగతుల్లో కొన్ని ఖాళీలు ఉన్నాయని తెలిపారు.అదేవిధంగా ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ,బైపిసి కోర్సులకు కూడా అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.మైనారిటీ వెల్ఫేర్ ద్వారా లభించే విద్యా అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# డంపింగ్ యార్డు రద్దు కోసం గళమెత్తిన రజకులు

- డంప్ యార్డు ఏర్పాటు తో హుజురాబాద్ స్మశానం గా మారబోతుంది
- రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ ధ్వజం

**హుజురాబాద్, ఏప్రిల్ 26 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



ఉద్యమాల గడ్డగా పేరొందిన హుజురాబాద్ డంపింగ్ యార్డ్ ఏర్పాటుతో కాష్టాల గడ్డగా మారే ప్రమాదం ఉందని రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కొనసాగుతున్న నిరవధిక దీక్షకు హుజురాబాద్ రజక సంఘం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం చౌరస్తా వద్ద మోకాళ్లపై కూర్చొని నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాయికృష్ణ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధంగా పట్టణ పరిధిలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సరైంది కాదన్నారు. కాలుష్యం పెరిగి అనారోగ్య సమస్యలు ఉద్భుతమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయని, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాధన కోసం జరిగిన సకల జనుల సమ్మె తరహాలోనే డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొలిపాక పోచయ్య, కొలిపాక సారయ్య, కొలిపాక శ్రీనివాస్, నల్ల బాలరాజు, గోపు వెంకటేశ్వర్లు, కొలి పాక శ్రీనివాస్ బిజెపి, కొండపాక లక్ష్మి, కొలిపాక లలిత, రామారపు రాధా, పలకల ఈశ్వర్ రెడ్డి, కట్టుకూరి మల్లారెడ్డి, రత్నం, ప్రభాకర్, కొల్లిపాక సమ్మయ్య తోపాటు రజక సంఘం నాయకులు, అఖిలపక్ష నాయకులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**మంథని, ఏప్రిల్26 (ప్రజా తీర్పు)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ వాసవి మాత జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు కన్యకా పరమేశ్వరి దేవాలయంలోని శ్రీ వాసవి మాత అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులను పొందారు. అనంతరం శ్రీ వాసవి మాత ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఎల్లంకి వంశీధర్, ఆర్యవైశ్య సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# దక్షిణాది పన్నులు.. ఉత్తరాది సీట్లు!

## సమాఖ్య వ్యవస్థ పునాదులను కదిలిస్తున్న డెలిమిటేషన్ దెబ్బ!

**(కపిల్ వాగ్మారే,ప్రజా తీర్పు భైంసా) ఏప్రిల్ 26**

భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో 'ఒక వ్యక్తి - ఒక ఓటు - ఒకే విలువ' అనేది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. అయితే, త్వరలో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన ఈ సూత్రాన్ని దక్షిణాది రాష్ట్రాల పాలిట శాపంగా మార్చబోతోందా అనే చర్చ ఇప్పుడు దేశవ్యాప్తంగా సాగుతోంది. జనాభాను నియంత్రించి, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలను రాజకీయంగా నిర్వీర్యం చేసేలా ఈ ప్రక్రియ ఉండబోతోందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా స్తంభింపజేసిన లోక్‌సభ స్థానాల గడువు ముగియనుండటంతో, రాబోయే మార్పులు సమాఖ్య వ్యవస్థ పునాదులనే కదిలించేలా కనిపిస్తున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన అనే అంశం భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక కీలకమైన మలుపుగా మారింది. రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వ సూత్రం నేడు దేశవ్యాప్తంగా నెలకొన్న జనాభా మార్పుల వల్ల సవాళ్లను ఎదుర్కొంటోంది. గడిచిన ఐదు దశాబ్దాలలో రాష్ట్రాల మధ్య సామాజిక, ఆర్థిక మరియు జనాభా పరమైన వ్యత్యాసాలు భారీగా పెరిగాయి. దీనివల్ల ఓటరు ఎక్కడ నివసిస్తున్నారనే దానిపై వారి రాజకీయ ప్రాతినిధ్యం ఆధారపడే విచిత్ర పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఉత్తరాదిలోని ఒక రాష్ట్ర ఓటరు కంటే దక్షిణాదిలోని ఓటరుకు పార్లమెంటులో రెట్టింపు ప్రాతినిధ్యం లభిస్తుండటం సమానత్వపు హక్కుకు విరుద్ధంగా కనిపిస్తోంది. ఈ అసమానతలకు ప్రధాన కారణం రాష్ట్రాలు సాధించిన అభివృద్ధిలోనే దాగి ఉంది. దక్షిణాది రాష్ట్రాలు విద్య, వైద్యం మరియు మహిళా సాధికారతపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల అక్కడ సంతానోత్పత్తి రేటు తగ్గి జనాభా స్థిరీకరణ సాధ్యమైంది. అయితే, ఇదే సమయంలో ఉత్తరాదిలోని అనేక రాష్ట్రాలు సామాజిక అభివృద్ధిలో వెనుకబడటం వల్ల అక్కడ జనాభా పెరుగుదల తీవ్రంగా కొనసాగింది. ఇప్పుడు కేవలం జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజిస్తే, జనాభాను అదుపు చేసి దేశాభివృద్ధికి సహకరించిన రాష్ట్రాలు రాజకీయంగా తమ బలాన్ని కోల్పోతాయి. అంటే బాధ్యతాయుతంగా వ్యవహరించినందుకు ఆయా రాష్ట్రాలకు శిక్ష విధించినట్లు అవుతుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇది కేవలం ప్రాంతాల మధ్య వివాదం మాత్రమే కాదు, దేశ సమాఖ్య స్ఫూర్తికే ముప్పుగా పరిణమించే అవకాశం ఉంది. ?మరోవైపు, ఈ జాప్యం వల్ల సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా అన్యాయం జరుగుతోంది. షెడ్యూల్డ్ కులాలు, తెగలు మరియు మైనారిటీ వర్గాలు ఎక్కువగా జనాభా సాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. నియోజకవర్గాల పరిధి అసాధారణంగా పెరగడం వల్ల ఈ వర్గాల సమస్యలు జాతీయ స్థాయిలో బలంగా వినిపించడం లేదు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ఫలాలు ప్రస్తుత జనాభా నిష్పత్తికి అనుగుణంగా అందకపోవడం వల్ల వారి సామాజిక మరియు రాజకీయ సాధికారత కుంటుపడుతోంది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో యువత వాటా ఎక్కువగా ఉన్నప్పటికీ, వారికి పార్లమెంటులో దక్కాల్సిన ప్రాతినిధ్యం లభించకపోవడం వారి రాజకీయ గొంతుకను బలహీనపరుస్తోంది. భారతదేశ ఆర్థిక ఫెడరలిజం కూడా ఈ చర్చతో ముడిపడి ఉంది. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆదాయానికి అత్యధిక వాటాను పన్నుల రూపంలో అందిస్తుండగా, ఆ నిధులు కేంద్రం ద్వారా వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధికి మళ్లించబడుతున్నాయి. ఇప్పటివరకు రాజకీయ సమతుల్యత ఉండటం వల్ల ఈ ప్రక్రియ సాఫీగా సాగింది. కానీ భవిష్యత్తులో రాజకీయ అధికారం కూడా జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాల వైపు మళ్లినప్పుడు, దక్షిణాది రాష్ట్రాలు తమ ఆర్థిక వనరులపై పట్టు కోల్పోయే ప్రమాదం ఉందని భావిస్తున్నాయి. తమ పన్నులు ఎక్కడ ఖర్చు చేయాలనే విషయంలో నిర్ణయాధికారం కోల్పోవడం రాష్ట్రాల మధ్య విభేదాలను మరింత పెంచుతుంది. ఈ సంక్లిష్ట సమస్యను పరిష్కరించడానికి కేవలం సీట్ల పెంపు సరిపోదు, వ్యవస్థాగతమైన మార్పులు అవసరం. రాజ్యసభను మరింత శక్తివంతం చేయడం ద్వారా రాష్ట్రాల హక్కులను కాపాడవచ్చు. అమెరికా సెనెట్ తరహాలో ప్రతి రాష్ట్రానికి సమాన ప్రాతినిధ్యం కల్పించడం లేదా ఆర్థిక అంశాల్లో రాజ్యసభకు మరింత అధికారాలు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలను పరిశీలించాలి. అలాగే వలస కార్మికుల సంక్షేమం కోసం దేశవ్యాప్త పోర్టబిలిటీ సౌకర్యం కల్పించడం ద్వారా పేద రాష్ట్రాల ప్రజలకు రక్షణ కల్పించవచ్చు. ముగింపులో చెప్పాలంటే, 2026 తర్వాత జరగబోయే పునర్విభజన ప్రక్రియ కేవలం అంకెల గారడీగా కాకుండా, సమాఖ్య స్ఫూర్తిని కాపాడేలా ఉండాలి. రాజకీయ బలం మరియు ఆర్థిక వనరుల మధ్య సమతుల్యతను సాధించినప్పుడే భారత ప్రజాస్వామ్యం నిజమైన అర్థంలో సుస్థిరంగా ఉంటుంది. అభివృద్ధి చెందిన రాష్ట్రాల ప్రయోజనాలను, వెనుకబడిన రాష్ట్రాల ఓటర్ల హక్కులను సమతుల్యం చేయడమే నేటి తక్షణ కర్తవ్యం. ఏ ఒక్క ప్రాంతం కూడా రాజకీయంగా అణచివేతకు గురవుతున్నామనే భావన కలగకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. అప్పుడే దేశ అఖండత, సార్వభౌమత్వం పటిష్టంగా ఉంటాయి. నేటి నాయకత్వం ప్రదర్శించే విజ్ఞతపైనే రేపటి భారతదేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. అభివృద్ధి అంటే కేవలం సంఖ్యల పెరుగుదల కాదు, అది అన్ని ప్రాంతాల సమాన భాగస్వామ్యమని గుర్తించినప్పుడే దేశం బలోపేతమవుతుంది.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్
9848559863

# జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన భవేశ్ మిశ్రా

**నిర్మల్, ఏప్రిల్ 26, (ప్రజాతీర్పు)**



నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా భవేశ్ మిశ్రా ఆదివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లాకు చేరుకున్న నూతన కలెక్టర్‌కు పూర్వపు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్‌లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో రత్నకళ్యాణి, జిల్లా అధికారులు జీవరత్నం, డా. రాజేందర్, శ్రీనివాస్, నరసింహా రెడ్డి, దయానంద్, భోజన్న, సుధాకర్, విజయలక్ష్మి, రమణ, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మండలం సర్పంచులతో ఎమ్మెల్యే కోరంకనకయ్య సమావేశం

- కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై సర్పంచులు దృష్టి సారించాలి: ఎమ్మెల్యే కోరం

**(పొనకంటి ఉపేందర్ రావు, ప్రజా తీర్పు టేకులపల్లి) ఏప్రిల్ 26**



ఇల్లందు :గ్రామాలలో స్థానిక నాయకత్వం తో సత్సంబంధాలు కలిగి ఉండాలిగ్రామ అభివృద్ధి,పార్టీ అభివృద్ధి రెండు కళ్ళలా ముందుకు సాగాలి ఆదివారంఎమ్మెల్యేక్యాంపు నందు శాసన సభ్యులు కోరం కనకయ్య ఇల్లందు మండలం కాంగ్రెస్ పార్టీ సర్పంచులందరితో సమావేశంనిర్వహించిసమాలోచనలు జరిపారుగ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి గురించి, పార్టీ సంస్థాగత నిర్మాణం పై ఆరా తీసారుగ్రామాలలో ఉన్న స్థానిక నాయకత్వంతో సత్స సంబంధాలు కలిగి ఉండాలని, మన పార్టీలో రావాలని, మనతో కలిసి పనిచేయాలని ఆసక్తి ఉన్న నాయకులను,ప్రజా ప్రతినిధులను మన పార్టీ నేతలతో సమాలోచనలు జరిపి పార్టీలోనికి ఆహ్వానించాలని పేర్కొన్నారుగ్రామాల అభివృద్ధి తన భాధ్యత అంటూ, ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే వారధిలా పనిచేయాలని కొరారుగ్రామాలలో భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ ఎదురులేని శక్తిగా నిలుపేందుకు సర్పంచులందరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారుఈ సమావేశంలోఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్ ఇల్లందు మండలం సర్పంచులు పాయం స్వాతి, వల్లాల మంగమ్మ,అరెంప్రియంకా, మెచ్చాసాయమ్మ, పాయం లలిత,బానోత్ శారద,సనప సావిత్రి, గుగులోత్ నాగార్జున్,తాటి యశోద, ధనసరి స్రవంతి,మూడు సరస్వతి,పూనెం స్వర్ణలత,బోడ కిషోర్, జర్పల లక్ష్మణ్,వాంకుడోత్ భారతి తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర అధికారిక పండుగగా శ్రీ వాసవి మాత జయంతి

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) ఏప్రిల్ 26**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు,గడ్డం వినోద్ వెంకటస్వామి, ఆదేశాల మేరకు శ్రీ వాసవి మాత జయంతిని తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగగా ప్రకటించినందుకు గాను బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి. చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు,ఈ సందర్బంగా చైర్ పర్సన్,మాట్లాడుతూ వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించడం ద్వారా ఆర్యవైశ్యులకు ముఖ్యమంత్రి సముచిత గౌరవం కల్పించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో అన్ని కులాలకు, వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులు...



# అనంతగిరి లో హిందూ సమ్మేళనము

**(వెగ్గళం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) ఏప్రిల్ 26**

అనంతగిరి లో జరిగిన హిందూ సమ్మేళనము కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బోయిని పల్లి ఆశ్రమము ముక్తానంద స్వామి,పెద్దలింగాపూర్ బూత్ అధ్యక్షుడు పండుగ లక్ష్మణ్,అనంతగిరి సర్పంచ్ అరుకాల నవీన్, సిరికొండ సర్పంచ్ గొడుగు విట్టల్,తెనుగువానిపల్లె వంచ చంద్రారెడ్డి,కరీంనగర్ విభాగ్ కార్యనిర్వహణ ఆర్ ఆర్ ఎస్ ప్రధాన వక్త,పాక సత్యనారాయణ అన్ని రాజకీయా పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాలుగోన్నారు.



# కలెక్టరేట్ లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**నిర్మల్,ఏప్రిల్ 26(ప్రజాతీర్పు ):**

కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆదివారం వాసవి మాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ముందుగా ఆయన పలువురు అధికారులు, సంఘాల నాయకులతో కలిసి వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ జయంతి వేడుకలలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, సంఘ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవాలు

**(వెగ్గళం రాధాకిషన్, ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) ఏప్రిల్ 26**

ఇల్లంతకుంట మండల కేంద్రలో ని శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో ఆరాధన మహోత్సవాలను ఘనంగా కుంకుమార్చనలు నిర్వహించారు ఈకార్యక్రమంలో గ్రామ ప్రజలు స్వామి వారిని ఆరాధించి స్వామివారి పూజలో పాలుగొని తీర్థ ప్రసాదలు స్వీకరించారు ఈకార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు గ్రామప్రజలు తదితరులు పాలుగోన్నారు

# జిడికే 11వ ఇంక్లైన్‌లో మూడో చైర్‌లిఫ్ట్ ప్రారంభించాలి

## కార్మిక సమస్యలపై మేనేజర్‌తో ఏఐటీయూసీ నాయకుల చర్చ

**గోదావరిఖని, ఏప్రిల్ 26 ( ప్రజా తీర్పు):**




సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని జిడికే 11వ ఇంక్లైన్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు గని మేనేజర్‌ను కోరారు. ఈ మేరకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను ఆధ్వర్యంలో ఆదివారం మేనేజర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గనిలో గాలి, నీటి సరఫరా సరిగా లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సరైన వెంటిలేషన్ లేకుండానే విధులు నిర్వహించాలంటూ యాజమాన్యం ఒత్తిడి చేయడం సరికాదన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకొని గాలి, నీరు, వెలుతురు అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు అవసరమైన పనిముట్లు పూర్తిస్థాయిలో సరఫరా చేయడం లేదని, వాటిని అందించాలని కోరారు. విధులకు వెళ్లే కార్మికులకు చైర్ కార్లు సరిపడా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌హెచ్‌డీ సెక్షన్‌లో మూడో చైర్‌లిఫ్ట్‌ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన గని మేనేజర్ వారం రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ ఆర్జీ-1 బ్రాంచి జీఎం కమిటీ సభ్యులు సిద్ధమల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గొడిశల నరేష్‌తో పాటు మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాలల భద్రత & మాదకద్రవ్యాల వ్యతిరేక సంక్షేమ వారం

## కలెక్టర్ కె. హైమావతి దిశానిర్దేశం

**మెదక్, ఏప్రిల్ 26 (ప్రజా తీర్పు ):**

ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా సంక్షేమ శాఖ, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, పోలీస్ వివిధ సంక్షేమ శాఖ అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించి 27వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు – బాలల భద్రత �đ రక్షణ మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారం నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 27వ తేదీ నుండి మే 2వ తేదీ వరకు – బాలల భద్రత �đ రక్షణ మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారం పటిష్టంగా నిర్వహించేందుకు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు ఇందుకుగాను ఆర్డీవోలు, ఎంపీడీవోలు, పోలీస్ , మండల ప్రత్యేక అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 27వ తేదీన శిశు సంరక్షణ సంస్థలలో అనంతర సంరక్షణ, పోలీస్ శాఖ/ఈగిల్ టీమ్ ద్వారా స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, ఉంటుందన్నారు. 28వ తేదీన బాల్య వివాహం బతుకు ఆగం, కౌమార గర్భాలు, పలాయన కేసులు, బాల్య వివాహాలపై అవగాహన నినాదంతో స్నేహా గ్రూప్ సమావేశాలు ఉంటాయన్నారు. 29వ తేదీ– సైబర్ నేరాలపై అవగాహన, గ్రామ బాలల రక్షణ కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 30వ తేదీన – కలెక్టరేట్ కార్యాలయంలో దత్తత కార్యక్రమం మరియు అవగాహన కల్పించడం, దత్తత సహాయ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉయ్యాలలు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని




పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే -01 తారీఖున బాల్ భరోసా ప్రారంభ అభివృద్ధి స్క్రీనింగ్ పిల్లల చిన్ననాటి దశ 0 నుంచి 5 సంవత్సరాలు మెదడు అభివృద్ధికి చాలా ముఖ్యమైన కాలం బాల్ భరోసా కార్యక్రమం ద్వారా పిల్లల అభివృద్ధిలో ఉండే ఆలస్యాలను ముందుగానే గుర్తించి వారికి సమయానికి అనవసరమైన సహాయం అందించడం పై దృష్టి పెడుతుంది ఈ కార్యక్రమం మండల ప్రతి గవర్నమెంట్ హాస్పిటల్ లో నిర్వహించడం జరుగుతుంది 2అఽ మత్తు పదార్థాల దుర్వినియోగ నివారణ మత్తు పదార్థాలు దుర్వినియోగం అంటే డ్రగ్స్ మద్యం లేదా పొగాకు వంటి పదార్థాలను హానికరంగా ఉపయోగించడం కామర దశలో ఉన్న పిల్లలకు కొన్ని కారణాల వల్ల ఇవి ఉపయోగించడం ప్రారంభించడం కాబట్టి ముందుగానే నివారణ చాలా ముఖ్యమైందని తెలిపారు. సంక్షేమ వారోత్సవాలను పండుగ వాతావరణం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులను ఆహ్వానించి అధికారులందరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ గూగుల్ మీట్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, ప్రత్యేక అధికారులు మండల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



## ఏడుపాయల జాతరలో చిన్నారి వెండి కడియాలు అపహరించేందుకు యత్నించిన వ్యక్తి పట్టివేత

**పాపన్నపేట /మెదక్, ఏప్రిల్ 26 ( ప్రజా తీర్పు):**

ఆదివారం ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో, ప్రతి ఆదివారం ప్రత్యేకంగా క్విక్ రెస్పాన్స్ టీమ్ (ఖ=ు) సిబ్బందితో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడుతోంది. ఈ క్రమంలో ఓ తల్లి షాపులో కొనుగోళ్లు చేస్తున్న సమయంలో, ఆమెతో ఉన్న చిన్నారిని ఓ దుండగుడు ప్రక్కకు తీసుకెళ్లి, చిన్నారి కాళ్లలో ఉన్న వెండి కడియాలను అపహరించి తన లోదుస్తుల్లో దాచుకున్నాడు. విధుల్లో అప్రమత్తంగా ఉన్న ఖ=ు సిబ్బంది ఈ ఘటనను గమనించి, వెంటనే అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రారంభంలో తనకు ఏమీ తెలియదని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ, పోలీసులు అతనిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, చిన్నారి వద్ద నుంచి అపహరించిన రెండు వెండి కడియాలు అతని వద్ద లభించాయి. పోలీసులు వెంటనే ఆ వెండి కడియాలను చిన్నారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన భక్తులు, పోలీస్ సిబ్బంది చూపిన అప్రమత్తత, సమయస్ఫూర్తిని అభినందించారు. అనంతరం నిందితుడిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పాపన్నపేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జాతరలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# సెల్ ఫోన్ కి బానిసలవుతున్న యువత...?

- తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహారించాలి.
- స్వచ్ఛంద సంస్థ నిర్వాహకరాలు ప్రేమ కుమారి

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, ఏప్రిల్ 26 (ప్రజా తీర్పు )**

కొయ్యలగూడెం ఎల్ ఎస్ ఎం స్వచ్ఛంద సంస్థ నిర్వాకరాలు, ప్రేమ కుమారి తన కార్యాలయంలో ఒక ప్రకటన ద్వారా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ...నేటి తరం సాంకేతిక యుగంలో చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు సెల్ ఫోన్ వలయంలో చిక్కుకుపోయారాని .ఎక్కడికి వెళ్లినా ఏం చేసినా ఓ చేయి స్మార్ట్ ఫోన్ పైనే ఉంటుందని షేరింగ్, లైక్ కామెంట్ ఈ క్షణం ఇదే ప్రపంచంగా యువత, పెద్దలు గడిపేస్తున్నారాని . డబ్బు లావాదేవీలతో సహా వినోదానికి, కాలక్షేపానికి ఇలా అన్ని అంశాలతో సెల్ ఫోన్ ముడిపడి పోయిందని.ఇది ప్రస్తుతం మానవ జీవనశైలిలో సెల్ ఫోన్ ఒక భాగంగా మనుషులందరినీ కట్టు బానిసలుగా మార్చుకుందని. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయే వరకు తనపై ఆదారపడేలా సెల్ ఫోన్ మలుచుకుందని . యువతీ, యువకులు విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్ ఫోన్ల ను పెట్టుకొని ఉదయం నిద్ర లేసిన దగ్గర నుండి రాత్రి పాడుకొనే వరకు పగలంతా సెల్ ఫోన్ తోనే కాలక్షేపం చేస్తున్నారాని ఎల్ ఎస్ ఎం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకరాలు ప్రేమ కుమారి అన్నారు .ఇంకా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలు ఎక్కువగా రోజంతా వీడియో గేమ్ లతో గడిపేస్తున్నారు.గంటలకొద్దీ అర్థం పర్థం లేని చాటింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తూ సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు.యువత ప్రస్తుత పరిస్థితిల్లో ప్రత్యక్షంగా ఉన్న మిత్రులతో ఆదుకోవడం కంటే ఆన్ లైన్ లో ఉన్న మిత్రులతో ఎక్కువగా గడుపుతున్నారు.సెల్ ఫోన్లు వచ్చినతరువాత మానవ



సంబంధాలు తక్కువై హాయ్.. హలో... బాయ్ పలకరింపులతోనే సరిపెడుతున్నారు. ప్రస్తుతపరిస్థితిల్లో ఫోనుకు బానిసలుగా మారి అతిగా ఫోన్ వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారాని ప్రేమ కుమారి అన్నారు .అలాగే కంటి చూపు మందగించడంతో పాటు జ్ఞాపకశక్తి కూడా మందగిస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారాని . అలాగే సెల్ ఫోన్ ల వల్ల చిన్న పిల్లల్లో సృజనాత్మకత తగ్గిపోవచ్చునని రోజులో ఫోన్ ఎంతతక్కువ వాడితే అంత మంచిదని 8 ఏళ్ళ లోపు పిల్లలకు ఫోన్లు ఇవ్వకపోవడం బెటరని వైద్య నిపుణులు పలు సందర్భాలలో చూసిస్తూ ఉన్నారాని ఆమె తెలిపారు.ప్రధానంగా పిల్లలు, యువత పై తల్లిదండ్రుల పర్యవేక్షణ కరువవడంతో యువత, పిల్లలు ఎక్కువగాబ సెల్ ఫోన్ కు బానిసలుగా మారుతున్నారాని ఎల్ ఎస్ ఎం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకరాలు ప్రేమ కుమారి అన్నారు .

**"రోజంతా వీడియో గేమ్ లతోనే కాలక్షేపం."**

కొందరు సామాజిక మాద్యమాలలో ముందుకెలుతుంటే మరికొందరు వీడియో గేమ్స్ తో కాలం గడిపేస్తున్నారాని వీడియో గేమ్ లో లైనమైతే పరిసరాలలో ఏం జరుగుతుందో కూడా తెలియనంతగా నిమగ్నమైపోతున్నారు. ప్రస్తుతం పబ్జి,ఫ్రీఫైర్, గన్ షూటింగ్ వంటి పలు రకాల మునిగి ఆత్మ హత్య లవరకు వెళుతున్నారు.సెల్ ఫోన్ ల కారణంగా నెట్ వాడకం కూడా అధికమైంది. గతంలో నెట్ దొరకాలంటే నానా అవస్థలుపడేవారు. ప్రస్తుతం త్రీజీ, పోర్ జీ, ఫైవ్ జీ సేవలతో పాటు తక్కువ ఖర్చుతో ఎక్కువ డేటా ప్యాకేజీలు లభిస్తుండడం నెట్ వినియోగం భారీగా పెరిగిపోతుంది. యువత చాటింగ్ వీడియో కాలింగ్ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.వాట్సాప్, పేస్ బుక్,ట్విట్టర్, ఇన్ స్టా గ్రాం స్నాప్ చాట్ నుండి మరికొన్ని సామాజిక మాద్యమాలను వినియోగిస్తున్నారు.సామాజిక మాద్యమాలలో అవి ఇవి అని తేడా లేకుండా యువత తమకు నచ్చినట్లు షేర్ చేసుకుంటూ సెల్ ఫోన్ లే లోకంగా కాలం వెల్లదీస్తున్నారాని ఆమె తెలిపారు .

**"తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలి."**

పిల్లలు, యువత నిత్యం ల్యాప్ టాప్ లు, ట్యాబ్ లు,ఐ పాడ్ లు, సెల్ ఫోన్ లతో గడుపుతున్నారు ఆ సమయంలో ఏదైనా ఇబ్బంది కలిగిస్తే కోపంతో ఊగిపోతున్నారు. చదువును సైతం నిర్లక్ష్యం చేస్తూ చాటింగ్ కే ప్రాధాన్యమిస్తున్నారు.కొంతమంది అయితే తల్లిదండ్రులను కూడా ఎదిరిస్తున్నారు.చాలా మంది విజ్ఞానం కోసం వినియోగించకుండా కొత్త పరిచయాలు, కొత్త స్నేహం కోసం సోషల్ మాద్యమాల్లో వెతుకుతున్నారు. అలాంటి వారి పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, వారి పట్ల ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని లేకుంటే మనకు తెలియకుండా పిల్లలు అనారోగ్యాల పాలవుతారని మానసిక వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారాని ప్రేమ కుమారి అన్నారు.

# లక్నోలో కోల్‌కతా సూపర్



ఒక్క రోజు వ్యవధిలోనే ఎంత మార్పు! శనివారం డబుల్ హెడర్‌లో బ్యాటర్ల భీకర మెరుపులతో రికార్డు స్కోర్లు నమోదైన ఐ పీ ఎల్ – 1 9 లో ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య లక్నోలో జరిగిన లోస్కోరింగ్ థ్రిల్లర్ అ భి మ ా న ు ల న ు అలరించింది. ఇరుజట్ల స్కోర్లు సమం కావడంతో ఈ సీజన్‌లో జరిగిన తొలి సూపర్ ఓవర్‌లో కోల్‌కతానే విజయం వరించింది. కేకేఆర్ నిర్దేశించిన 156 పరుగుల స్వల్ప ఛేదనలో లక్నో సైతం నిర్ణీత ఓవర్లలో అంతే స్కోరు (155/8) చేయడంతో మ్యాచ్ టై అయింది. సూపర్ ఓవర్‌లో లక్నో.. నరైన్ మాయ చేయడంతో ఒక్కటంటే ఒక్కటే పరుగు చేసింది. రింకూ తొలి బంతికే ఫోర్ బాది కోల్‌కతాకు రెండో విజయాన్ని అందించాడు. మొదట మోహ్సిన్ ఖాన్ (5/23) పేస్‌కు దాసోహమైన కేకేఆర్.. 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 155 రన్స్ చేసింది. ప్రధాన బ్యాటర్లంతా నిరాశపరిచినా లోయరార్డర్‌లో రింకూ సింగ్ (51 బంతుల్లో 83 నాటౌట్, 7 ఫోర్లు, 5 సిక్సలు) పోరాడి ఆ జట్టును పోటీలో నిలిపాడు.

### లక్నో చేజేతులా..

వైభవ్ రెండో ఓవర్లో తొలి బంతికే ప్రమాదకర మిచెల్ మార్ష్ (2)ను ఔట్ చేసి లక్నోకు తొలి షాకివ్వగా కేకేఆర్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థికి పరుగుల రాకకు అడ్డుకట్ట వేశారు. స్పిన్ ద్వయం నరైన్ (1/23), వరుణ్ (2/33) మాయతో మార్క్మ్ (29), పంత్ (42) వంటి హిట్టర్లు క్రీజులో ఉన్నా పది ఓవర్లకు లక్నో స్కోరు 63/1 మాత్రమే. 11వ ఓవర్లో బంతినందుకున్న గ్రీన్.. మార్క్మ్రను ఔట్ చేయగా నరైన్, పంత్‌కు చెక్ పెట్టాడు. క్రీజులో నిలిచేందుకు తంటాలు పడ్డ పూరన్ (9).. వరుణ్ ఓవర్లో నిష్క్రమించగా ముకుల్ చౌదరి (1), అనుకుల్ ఓవర్లో రింకూకు క్యాచ్ ఇవ్వడంతో లక్నో ఐదో వికెట్ కోల్పోయింది. చివరి 5 ఓవర్లలో లక్నో విజయానికి 58 రన్స్ అవసరమైన దశలో త్యాగి ఓవర్లో హిమ్మత్ (19), బదోని మూడు సిక్సలు బాది జెయింట్స్‌ను పోటీలోకి తెచ్చారు. అయితే వరుణ్ మరుసటి ఓవర్లో బదోనిని ఔట్ చేయగా వైభవ్ 19వ ఓవర్లో లిండె (8) నిష్క్రమిండంతో ఆఖరి ఓవర్‌లో ఆ జట్టు విజయానికి 17 పరుగులు అవసరమయ్యాయి.



## జిమ్ములు, గిమ్ములు లేవు.. నా ఫిట్‌నెస్‌కు కారణం ఇదే అంటున్న హాట్ బ్యూటీ దివ్య భారతి

ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అయ్యింది హాట్ బ్యూటీ దివ్య భారతి, బ్యాచిలర్ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన ఈ అమ్మడు చేసింది రెండే రెండు సినిమాలు.. కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. కాగా ఈ అమ్మడు ఓ ఇంటర్వ్యూలో తెలుగు సినీ పరిశ్రమ, ప్రేక్షకులు అలాగే తన వ్యక్తిగత అనుభవాలపై పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అయ్యింది హాట్ బ్యూటీ దివ్య భారతి, బ్యాచిలర్ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన ఈ అమ్మడు చేసింది రెండే రెండు సినిమాలు.. కానీ విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. కాగా ఈ అమ్మడు ఓ ఇంటర్వ్యూలో తెలుగు సినీ పరిశ్రమ, ప్రేక్షకులు అలాగే తన వ్యక్తిగత అనుభవాలపై పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. తాను ఏమనుకున్నానో పరిశ్రమ, ప్రజల నుంచి అదే ఆదరణ లభించిందని, ఎటువంటి తేడా లేదని దివ్య భారతి తెలిపింది. తెలుగు ప్రేక్షకులు చాలా మంచి మనసు గలవారని, చేసిన పనికి ప్రేమను ఇస్తారని, వారికి మంచి పనిని అందిస్తే అపారమైన ప్రేమను కురిపిస్తారని తెలిపింది. బ్యాచిలర్ సినిమాలోని ఆదియే పాటకు అసాధారణమైన ఆదరణ లభించిందని, భాష తెలియని వారు కూడా దేశవ్యాప్తంగా, విదేశాలలో దీనిని ఆదరించడం తనను ఆశ్చర్యపరిచిందని దివ్య భారతి తెలిపారు. +.ూ.ూ.ు. చిత్రం నుండి అయ్యో పాపం సారూ అలాగే ఓడి అమ్మ పాటలు తనకు ఇష్టమైనవని, ఇంకా విడుదల కాని ఒక విషాద గీతం కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని తెలిపింది. ఆమె ఫిట్‌నెస్ గురించి అడగ్గా, తాను ఫిట్‌నెస్ ఫ్రీక్ కాదని, తన సన్నటి శరీరం జన్యుపరమైనదని స్పష్టం చేశారు. తాను వ్యాయామం చేయలేదని, బరువు పెరగడం కూడా కష్టమని తెలిపింది. అయితే, కథ డిమాండ్ చేస్తే, బలమైన స్క్రిప్ట్ ఉంటే శారీరక మార్పులకు సిద్ధమని తెలిపింది. తల్లి సెంటిమెంట్ కారణంగా జుట్టు కత్తిరించుకోవడానికి నిరాకరించానని, తన తల్లి తన పొడవాటి జుట్టును ఇష్టపడతారని తెలిపింది. ఆహార అలవాట్ల విషయానికి వస్తే, తాను ఎప్పుడూ ఆకలితో ఉండనని, మితంగా అన్ని రకాల ఆహార పదార్థాలను తింటానని పేర్కొంది. ప్రస్తుతం డైట్ పాటిస్తున్నానని, వర్కవుట్ చేయనప్పుడు ఆహారంపై దృష్టి పెట్టడం అవసరమని చెప్పుకొచ్చింది. సుడిగాలి సుధీర్‌తో కలిసి చిత్రీకరణ అనుభవాన్ని పంచుకుంటూ, సినిమా మొత్తం చాలా సరదాగా ఉంటుందని తెలిపింది. అప్పట్లో తనకు తెలుగు అంతగా తెలియదని, కానీ సెట్‌లో అందరూ సరదాగా, స్నేహపూర్వకంగా ఉండేవారని, కొత్త పరిశ్రమ అనే భావన ఎప్పుడూ కలగలేదని చెప్పుకొచ్చింది. షూటింగ్ ఎక్కువగా హైదరాబాద్‌లో, కొన్ని సన్నివేశాలు గ్రామీణ ప్రాంతంలో జరిగాయని, ప్రాంతీయ ఆహార పదార్థాల కారం తనకు ఆశ్చర్యం కలిగించినప్పటికీ, విభిన్న సంస్కృతి, ఆహారం, వస్త్రధారణను ప్రయత్నించడం ఆనందంగా ఉందని తెలిపింది.



## సుధీర్‌తో నాది 10 ఏళ్ళ జర్నీ.. మా బంధం రాత్రికి రాత్రే పుట్టింది కాదు.. అసలు విషయం చెప్పిన రష్మీ

జబర్దస్త్ షో లో ఈ ఇద్దరూ ప్రేమలో ఉన్నారంటూ చాలా వార్తలు పుట్టుకొచ్చాయి. షో నిర్వాహకులు కూడా ఇద్దరి మధ్య ప్రేమ ఉంది అనేలా ఎపిసోడ్స్ ప్లాన్ చేయడం, లవ్ బీజీఎమ్ లు వేయడం, రకరకాల ఎడిట్ లు చేసి చూపించడంతో ప్రేక్షకులు కూడా ఇద్దరూ ప్రేమలో ఉన్నారని అనుకున్నారు. కాగా మా ఇద్దరి మధ్య లాంటిదేమీ లేదు అని ఎప్పటికప్పుడు చెప్పుకుంటూ వచ్చారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సుధీర్ గురించి రష్మీ చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. తెరపై మీ ఇద్దరి కెమిస్ట్రీని చూసి, షోలో ఏదో జరుగుతోందని బయట చాలామంది భావిస్తుంటారని, దీనిపై తమ సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఎప్పుడూ ప్రశ్నించలేదా అని యాంకర్ అడగ్గా, రష్మీ క్లారిటీ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ, ప్రేక్షకులు చూస్తున్నది ప్రతి ఎపిసోడ్‌లో కనిపించే కనెక్టివిటీ మాత్రమే కాదని, అది తమ ఆఫ్–స్క్రీన్ సంబంధం నెమ్మదిగా ఎలా డవలప్ చెందిందో, అదే తెరపై కనిపిస్తుందని తెలిపింది. పదేళ్ల పాటు కలిసి పనిచేయడం ద్వారా ఈ బంధం క్రమంగా బలపడిందని చెప్పుకొచ్చింది. తాను షో ప్రారంభించినప్పుడు సుధీర్ అందరిలోకెల్లా చిన్నవాడని, తాను కూడా కొత్తగా చేరానని రష్మీ గుర్తుచేసుకున్నారు. ఈక్వేషన్ నెమ్మదిగా అలా అలా ఏర్పడిందని చెప్పుకొచ్చింది.




Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020